
మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310
పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 70   శుక్రవారం   15 - 08 - 2025   పేజీలు: 8   వెల: 4

## క్షేత్రస్థాయి పర్యటనకు మంత్రివర్గ ఉపసంఘం



2లో..




## రెండు స్థానాల్లోనూ కూటమి విజయ కేతనం



- ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు
- 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ విజయభేరి
- తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం

మన గళం, కడప:

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరానికి ఓటర్లు స్వస్తి పలికారు. మాటల యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళ్లు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం 2 లో..



## అధికారుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

### వీధి కుక్కల తరలింపుపై సుప్రీంకోర్టులో వాడీవేడి వాదనలు

మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలో వీధి కుక్కలను పట్టుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి కుక్కలను షెల్టర్ హెూమ్స్‌కు తరలించాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలు బహిర్గతం కాకముందే అధికారులు వాటిని పట్టుకోవడం ఎలా మొదలుపెట్టారని ధర్మాసనం ప్రశ్నించింది. జంతు నియంత్రణ మార్గదర్శకాలను సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని 2 లో..

# హర్ ఘర్ పే..తిరంగా ర్యాలీ





(మన గళం,కర్నూలు కలెక్టరేట్) : ఆగస్టు 15,79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో గురువారం హర్ ఘర్ పే..తిరంగా ర్యాలీ జరిగింది. స్థానిక మౌర్యా ఇన్ హెూటల్ నుంచి రాజవిహార్, మెడికల్ కాలేజ్, పెద్దాసుపత్రిల మీదుగా ఈ ర్యాలీ కలెక్టరేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం దాకా సాగింది. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు పోరాడి సాధించిన స్వాతంత్ర దినోత్సవాన్ని భారతీయులంతా సమైక్యంగా,ఘనంగా జరుపుకో వాలన్నారు. జాతీయత,ఆచార,సాంప్రదాయాలను గౌరవిస్తూ, భావితరాలకు స్వాతంత్ర దినోత్సవ ఘనతను తెలియ జెప్పాలన్నారు. దేశ వాసులంతా ఈ జెండా దినోత్సవాన తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి, తామంతా భారతీయులమని ఎలుగెత్తి చాటి చెప్పాలన్నారు. అంతకు ముందు ర్యాలీలో భారత్ మాతా కీ జై అంటూ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు లోకేష్, మురళీనాయుడు, హెూవిలన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్‌లో క్లౌడ్‌బరస్ట్..



### – 12 మంది భక్తులు మృతి

మన గళం డెస్క్ : జమ్ము కశ్మీర్‌లో క్లౌడ్‌బరస్ట్ చోటు చేసుకుంది. దీంతో కిష్త్వార్‌లోని చోసిటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ వరదలకు 12 మంది భక్తులు వరద ప్రవాహంలో చిక్కుకుని మరణించారు. స్థానిక మాచైల్ మాతా మందిరానికి వెళ్లే యాత్ర ఇక్కడి నుంచే మొదలవుతుంది. మాచైల్ మాతా దర్శనం కోసం వెళ్లే క్రమంలో నది దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. 2 లో..

## రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయం




### – ఎలక్షన్ కమిషన్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

మన గళం, పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఘోర ఓటమితో షాక్ లో ఉన్న వైసీపీకి... ఏపీ హైకోర్టులో మరో షాక్ తగిలింది. ఈ రెండు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ అవకతవకలకు పాల్పడిందని... పులివెందుల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని లేదా పోలింగ్ పై స్టే విధించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ ను విచారించిన 2 లో..

# కర్నూలుకు గర్వకారణం

### ఐపీఎస్ డా. జి.వి. సందీప్ చక్రవర్తికి 6వ రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ

మనగళం, కర్నూలు క్రైం : కర్నూల్ నగరానికి చెందిన 2014 బ్యాచ్ ఐపీఎస్ అధికారి డా. జీవీ సందీప్ చక్రవర్తి తన 6వ రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ (పీఎంజీ) అందుకోనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం గురువారం ప్రకటించింది. ఆగస్టు 15, 2025న న్యూఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ వేడుకల సందర్భంగా ఆయన ఈ మెడల్‌ను స్వీకరించనున్నారు. ఆయన ధైర్యం, సాహసం మరియు కాశ్మీర్‌లో అనేక ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో చురుకైన పాత్ర పోషించడాన్ని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం అందించనున్నారు. కర్నూల్‌లో పుట్టి పెరిగిన డా. జి.వి. సందీప్ చక్రవర్తి, డా. జి.వి. రామ గోపాల్ రావు (రిటైర్డ్ ఆర్ఎంఓ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కర్నూల్) , పి.సి. రంగమ్మ (రిటైర్డ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారి) ల కుమారుడు. ఆయన మాంటెస్సోరీ పబ్లిక్ స్కూల్, ఏ–క్యాంప్, కర్నూల్ లో పాఠశాల విద్యను పూర్తిచేశారు. అదేవిధంగా కర్నూల్ మెడికల్ కాలేజ్ నుండి వైద్య విద్య పూర్తి చేశారు. అనంతరం 2014లో భారత పోలీసు సేవ (ఐపీఎస్)లో చేరారు. ప్రస్తుతం సీనియర్ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ), శ్రీనగర్‌గా పనిచేస్తున్న ఆయన, గతంలో జమ్మూ అండ్ కాశ్మీర్‌లో అనేక కీలక పదవులు నిర్వహించారు. ఈ మరకు స్నేహితులు, సన్నిహితులు, బంధువుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎస్ డాక్టర్ జీవీ సందీప్ చక్రవర్తి కర్నూలు జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.



**– ఇప్పటివరకు అందుకున్న అవార్డులు, గౌరవాలు:**

1. రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ (పీఎమ్ జీ) ఐదు సార్లు
2. జమ్మూ అండ్ కాశ్మీర్ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ నాలుగు సార్లు
3. ఇండియన్ ఆర్మీ చీఫ్ కమండేషన్ డిస్క్
4. నార్తర్న్ ఆర్మీ కమాండ్ కమండేషన్ డిస్క్
5. జమ్మూ అండ్ కాశ్మీర్ డీజీపీ కమండేషన్ డిస్క్
6.సీఆర్ పీఎఫ్ అండ్ ఐటీబీపీ డీజీపీ కమండేషన్ డిస్క్ మొత్తం ఏడు సార్లు



## గుజరాత్‌లో పరువు హత్య

### – కూతురిని హత్య చేసిన తండ్రి!

మన గళం, అహ్మదాబాద్: గుజరాత్‌లో పరువు హత్య జరిగింది. 18 ఏళ్ల అమ్మాయి మృతి పట్ల అనుమానాలు వ్యక్తం అయ్యాయి. దీంతో ఆ కేసును దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఆ మర్డర్ కేసులో తండ్రే హంతకుడు అని తేల్చారు. బనస్కాంత జిల్లాలో ఈ ఘటన జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రికా చౌదరీ అనే 18 ఏళ్ల అమ్మాయి నుంచి ఆమె ప్రియుడు హరీశ్ చౌదరీ ఫోన్‌కు ఓ మెసేజ్ వచ్చింది. తనను కాపాడాలి అంటూ ఆ మెసేజ్‌లో ఉంది. కానీ ఆ రోజు రాత్రే చంద్రిక ప్రాణాలు విడిచింది. ఆమె సహజ కారణాల వల్ల మరణించినట్లు భావించారు. ఇంట్లో వాళ్లు ఎవరికీ తెలియకుండానే అంత్యక్రియలు నిర్వహించారు. కనీసం ఆమె సోదరుడికి కూడా చంద్రిక విషయాన్ని చెప్పలేదు. కానీ ఆమె ప్రియుడు హరీశ్ చౌదరీకి అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చంద్రిక పంపిన మెసేజ్‌లను పోలీసులకు ఫార్వర్డ్ చేశారు. రంగంలోకి దిగిన 2 లో..

# అధికారుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

అధికారుల తీరుపై మండిపడింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఆగస్టు 11న ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఢిల్లీలో పెరుగుతున్న కుక్కకాటు ఘటనలపై సుమోటోగా స్పందిస్తూ, వీధి కుక్కలన్నింటినీ షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై జంతు ప్రేమికులు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఢిల్లీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. కుక్కకాటు వల్ల చిన్నారులు చనిపోతున్నారని, రేబిస్ కేసులు పెరుగుతున్నాయని కోర్టు దృష్టికి తెచ్చారు. “గతేడాది దేశవ్యాప్తంగా 37 లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. స్టెరిలైజేషన్ చేస్తే రేబిస్ ఆగదు. కుక్కలను చంపాల్సిన అవసరం లేదు. వాటిని వేరుగా ఉంచాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆడుకోవడానికి బయటకు పంపలేని పరిస్థితి ఉంది” అని ఆయన వాదించారు. జంతు సంక్షేమ సంస్థ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ, అసలు ఢిల్లీలో తగినన్ని షెల్టర్ హోమ్స్ లేనప్పుడు కుక్కలను ఎక్కడికి తీసుకెళతారని ప్రశ్నించారు. “షెల్టర్ హోమ్స్ లేనప్పుడు ఈ ఉత్తర్వులు ఎలా వర్తిస్తాయి? కుక్కలను ఒకేచోట బంధిస్తే అవి ఒకదానిపై ఒకటి దాడి చేసుకుని చనిపోయే ప్రమాదం ఉంది. ఇది చాలా భయంకరమైన పరిస్థితికి దారితీస్తుంది” అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కూడా మౌలిక సదుపాయాల కొరతను ప్రస్తావించారు.

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, పార్లమెంటు చట్టాలు చేసినా అధికారులు వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “ఒకవైపు మనుషులు ఇబ్బంది పడుతుంటే, మరోవైపు జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. దీనికంతటికీ అధికారుల వైఫల్యమే కారణం” అని ధర్మాసనం అభిప్రాయపడింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఈ కేసులో తీర్పును రిజర్వ్‌లో ఉంచుతున్నట్లు ప్రకటించింది.

# జమ్ము కశ్మీర్‌లో క్లౌడ్‌బరస్ట్..

ప్రమాద సమయంలో చాలా మంది భక్తులు అక్కడ ఉన్నట్లు తెలిసింది. దీంతో బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో మాచైల్ మాతా యాత్ర ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# గుజరాత్‌లో పరువు హత్య



పోలీసులు కేసును ఛేధించారు. తండ్రి సేధాభాయ్ పటేల్, చిన్నాన శివభాయ్ పటేల్ ఆ హత్య చేసినట్లు తేలింది. తారడ్‌లోని థాంటియాలో ఈ మర్డర్ జరిగింది. ఈ కేసులో ఇదర్ని అరెస్టు చేశారు. తండ్రి పరారీలో ఉన్నట్లు ఏసీపీ సుమన్ నాలా తెలిపారు. హరీశ్, చంద్రిక.. కొన్నాళ్ల నుంచి రిలేషన్‌లో ఉన్నారు. కానీ ఆమె కుటుంబం హరీశ్‌ను వ్యతిరేకించింది. చంద్రికను మరొకరి ఇచ్చి పెళ్లి చేయాలని భావించింది. ఈ విషయాన్ని హరీశ్‌కు ఆ అమ్మాయి పలుమార్లు చెప్పింది. తన ఫ్యామిలీ నుంచి దూరంగా తీసుకువెళ్లాలని జూన్ 24వ తేదీన ఆమె హరీశ్‌ను వేడుకున్నది. ఒకవేళ నువ్వు తీసుకెళ్లకుంటే, తన ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేస్తారని చెప్పిందామె. వాస్తవానికి అంతకుముందు ఇద్దరూ కుటుంబానికి దూరంగా వెళ్లిపోయారు. కానీ పోలీసులు వాళ్లను పట్టుకుని వచ్చారు. చంద్రికను ఇంటికి పంపారు. అయితే మళ్లీ కొన్ని రోజుల్లోనే పరిస్థితి విషమించింది. పేరెంట్స్ చంపేస్తారని హరీశ్‌కు మెసేజ్ వచ్చింది. ఆ తర్వాత ఆమె మృతిచెందింది.

చంద్రిక ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసిన హరీశ్ .. హెబియస్ కార్పస్ పిటీషన్ వేశాడు. కానీ ఈలోగా ఆమె ప్రాణాలు కోల్పోయింది. సహజ మరణం చెందినట్లు ఆమె కుటుంబం డెత్ సర్టిఫికేట్ సమర్పించింది. కానీ హరీశ్ దీన్ని నమ్మలేదు. చంద్రిక మరణం కేసులో దర్యాప్తు చేపట్టాలని పోలీసుల్ని కోరాడు. విచారణ సమయంలో పోలీసులకు కొన్ని అనుమానాలు వచ్చాయి. సహజ మరణమే అయినా ఆమెను డాక్టర్ వద్దకు తీసుకెళ్లలేదని, కనీసం బంధువులకు చెప్పలేదని, సోదరుడికి కూడా ఆ విషయం తెలియలేదని గుర్తించారు. దీంతో కుటుంబంపై అనుమానాలు బలపడ్డాయి. చంద్రిక మృతిపై డౌట్స్ రాకుండా ఉండేందుకు.. తొలుత ఆమెకు మత్తు మందు ఇచ్చారు. ఆ తర్వాత ఆమె గొంతు నొక్కారు. ఆ తర్వాత ఉరి వేసుకున్నట్లు చిత్రీకరించారని పోలీసులు తెలిపారు. సూసైడ్ చేసుకున్నట్లుగా నమ్మించి ఆ తర్వాత సహజంగా మరణించినట్లు చెప్పారని పోలీసులు పేర్కొన్నారు.

## రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయం




హైకోర్టు... ఈ విషయంలో తాము కలగజేసుకోలేమని తెలిపింది. రీపోలింగ్ పై ఎన్నికల కమిషన్ దే తుది నిర్ణయమని స్పష్టం చేసింది. మరోవైపు, పిటిషన్ ను హైకోర్టు విచారించే సమయానికే పులివెందుల ఫలితాలు వెల్లడయ్యాయి. ఇంకోవైపు, పులివెందుల స్థానంలో రెండు చోట్ల రీపోలింగ్ నిర్వహించామని హైకోర్టుకు ఈసీ తరపు న్యాయవాదులు తెలిపారు.

# రెండు స్థానాల్లోనూ కూటమి విజయ కేతనం





పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలోనూ.. టీడీపీ భారీ విజయం సొంత చేసుకుంది. అయితే ప్రస్తుతం జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. మాజీ సీఎం సొంత గడ్డపై టీడీపీ తన జెండా ఎగరవేసింది. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి ఓటు వేశారు. ఈ మేరకు జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగించారు. టీడీపీ ప్రస్థానంలో.. పులివెందుల ఉపఎన్నిక విజయం ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చని అనడంలో అతిశయోక్తి లేదు.

ఇక, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకుంటున్నారు.

అయితే, కడప పాలిటెక్నిక్ కళాశాలలో ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరిగింది. ఒంటిమిట్ట జడ్పీటీసీ కౌంటింగ్‌కు పది టేబుళ్లు ఏర్పాటు చేశారు. రెండు రౌండ్లలో ఒంటిమిట్ట జడ్పీటీసీ కౌంటింగ్ పూర్తి అయింది. ఒక్కో టేబుల్‌పై 1,000 ఓట్లు లెక్కించేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని ఆరోపిస్తూ కౌంటింగ్‌ను వైసీపీ నేతలు బహిష్కరించారు. అయితే, రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

# క్షేత్రస్థాయి పర్యటనకు మంత్రివర్గ ఉపసంఘం

**- జిల్లా, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పుపై మంత్రివర్గ ఉపసంఘం క్షేత్రస్థాయి పర్యటన**
**- ఈ నెల 29, 30 తేదీల్లో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సమావేశాలు**

మన గళం, అమరావతి : జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు వాటి పేర్ల మార్పుతో పాటు కొత్తవాటి ఏర్పాటుపై ఏపీ సర్కార్ నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 29, 30 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటించనుంది. అక్కడి కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో చర్చించి, ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించనుంది. మంత్రివర్గ ఉపసంఘంలోని సభ్యులు రెండు బృందాలుగా ఏర్పడి 13 ఉమ్మడి జిల్లా కేంద్రాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, పాడేరుతో పాటు పోలవరం ముంపు ప్రాంతం ఉన్న ఏడు మండలాల పరిధిలో ఒకచోట సమావేశాలు నిర్వహిస్తారు. దీంతోపాటు సెప్టెంబర్ 2 వరకు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ వినతులు స్వీకరిస్తారు. వీటిపై మంత్రులు చర్చించి సెప్టెంబర్ 15న ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం రాష్ట్ర సచివాలయంలో బుధవారం నాడు నిర్వహించారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, అనిత, పి.నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. గత వైఎస్సార్సీపీ పాలనలో జిల్లాల విభజన సరిగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కొన్నిచోట్ల గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి 150 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. తిరుపతికి దగ్గర్లో ఉన్న వెదురుకుప్పం మండలాన్ని చిత్తూరు జిల్లాలో చేర్చారని



చెప్పారు. ఇలాంటి వాటన్నిటినీ సరిచేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించిందని పేర్కొన్నారు. కొందరు నియోజకవర్గ మార్పులు కోరుతున్నారని వాటి హద్దులు మార్చడం సాధ్యం కాదని అనగాని సత్యప్రసాద్ స్పష్టంచేశారు.

# పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ


**- 30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారన్న లోకేశ్ - తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత**

మన గళం, అమరావతి : కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.



# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది

మన గళం, అమరావతి : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రంగా స్పందించారు. ఈ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల నాటి వెబ్ కాస్టింగ్ ఫుటేజీని ప్రజల ముందు పెట్టాలని సవాల్ విసిరారు. ఈ మేరకు శ్యామల సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనించారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిన్నాయనే విషయం అందరికీ అర్థమైందని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో అధికార టీడీపీపై తీవ్ర విమర్శలు చేసిన శ్యామల, ప్రభుత్వ పారదర్శకతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. పులివెందులలో బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి, ఒంటిమిట్టలో ముద్దుకృష్ణారెడ్డి గెలుపొందారు. ముఖ్యంగా, జగన్ అడ్డా పులివెందులలో సాధించిన విజయంతో టీడీపీ శ్రేణులు సంతోషంతో ఉప్పొంగిపోతున్నాయి .



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ






మనగళం, కర్నూలు క్రైం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ గారు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో ఆగస్టు 15న(శుక్రవారం) స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం ఉదయం పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పరేడ్ రిహార్సల్స్ ను ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకలకు ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసు నిఘా ను పటిష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు, ఆర్ ఎస్సైలు, సివిల్, ఏ ఆర్ పోలీసులు, హెూంగార్డ్సు, స్కాట్ విద్యార్దులు, రెడ్ క్రాస్, సీనియర్ సిటిజన్స్, ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవీఆర్ కళాశాలలో ముగ్గుల పోటీలు




మనగళం, కర్నూలు సిటీ: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా సెట్కూరు ఆధ్వర్యంలో గురువారం కేవీఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినీలు ముగ్గుల పోటీలలో కూడా దేశభక్తి ఉట్టిపడే విధంగా అద్భుతమైన ప్రతిభతో స్వాతంత్ర స్ఫూర్తిని నింపారని రీజినల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్( ఆర్ఐఓ ) లాలే ప్పా, సెట్కూరు సీఈవో వేణుగోపాల్ పేర్కొన్నారు. విద్యార్థినులు సృజనాత్మకత తో ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా ఆలనాటి స్వాతంత్ర పోరాటాన్ని కూడా గుర్తు చేశారని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సభియా పర్వీన్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రభు చరణ్ సంతోషం వ్యక్తం చేశారు. విజేతలకు స్వతంత్ర దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రేష్మఅధ్యాపకులు, హిమబిందు, సునీత శ్రీనివాసులు, రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలి



మనగళం, కర్నూలు సిటీ : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ సొంత ఇలాక పులివెందులలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి భారీ విజయం సాధించడంపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ ఉప ఎన్నిక ఫలితాల పై గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అరాచకానికి, ప్రజాస్వామ్యానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. వై నాట్ 175 అంటూ విర్ర వీగిన జగన్, తన సొంత నియోజకవర్గంలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలో కనీసం డిపాజిట్ ని కూడా దక్కించుకోలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఈ ఫలితంతోనైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ విజయమన్న ఎంపీ నాగరాజు... జగన్ కోటను బద్దలు కొట్టి విజయం సాధించిన మారెడ్డి లతారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## 'డాగ్ షెల్టర్' ఏర్పాటుకు స్థల పరిశీలన



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 'డాగ్ షెడ్' ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన డాగ్ షెల్టర్ ఏర్పాటుకు బస్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జననివాస ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఉండకూడదనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టి ఉంచుకుని, నగర శివార్లలో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంచొద్దు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు అపరిశుభ్రంగా ఉంచరాదని, తక్షణమే పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, పశువులకు నిలయం మారుతున్నాయన్నారు. దోమలు వృద్ధి చెంది నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని, క్రిమికీటకాలు, పాములు సంచరంచే అవకాశం ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేస్తున్నామని, తదనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. నోటీసులు అందేంత వరకు ఉండకుండా యజమానులు వెంటనే తమ ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# మౌలిక వసుతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు సిటీ : ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. జిల్లాలో గత 77 సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేని 14 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించాలన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రూ.120 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, కాలువలు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రోడ్డు లేని గ్రామాలు ఎన్ని ఉన్నాయి అని సర్వే నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. గత 77 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 27 ఉన్నట్లు సర్వే లో తేలిందన్నారు. అదే విధంగా ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో 14 గ్రామాలకు మొదటి విడతలో రోడ్లు వేశామన్నారు. ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల, ఆస్పరి మండలం చెన్నంపల్లి, అట్టేకల్, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు, కర్నూలు మండలం బావాపురం, కోడుమూరు మండలం బైనాదొడ్డి, పత్తికొండ మండలం కురువులదొడ్డి, దేవకుంట, తుగ్గలి మండలం హుస్సేనాపురం, గూడూరు మండలం పొన్నెకల్, వెల్దుర్తి మండలం చిన్నకొలుములపల్లి, హెూళగుంద మండలం హెున్నూర్ కొట్టాల, నెరణికి, కడ్లమాగి గ్రామాల్లో రూ.18 కోట్లతో 20 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 10 గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పనులు పూర్తయిందని, మిగిలిన 4 గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయని చెప్పారు. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిగిలిన 13 గ్రామాల్లో కూడా ఫేజ్ 2 కింద రోడ్ల నిర్మాణం చేస్తామని కలెక్టర్ తెలిపారు. గత ఏడాది పల్లె పండుగ కార్యక్రమంలో 100 శాతం రోడ్ల పనులు పూర్తి చేసి కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ఈ ఏడాది 8 వేల 500 ఫాం పాండ్ లను నిర్మిస్తున్నామని, రైతులు తమ పొలాల్లో 3 లేదా 5 సెంట్లలో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. 14 గ్రామాల నుండి హాజరైన ప్రజలలో కొంతమంది ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద లేని రోడ్లు, బోర్ వెల్స్, శ్మశాన వాటికలు లాంటివి ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కూడ తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

**మీ సాయం మరువం**

**– కృతజ్ఞత లు తెలిపిన 14 గ్రామాల ప్రజలు**

ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు జిల్లా కలెక్టర్ సాయం మరువమని ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు మండలం పొన్నెకల్ గ్రామస్తుడు జ్ఞాన దేవర రెడ్డి, కోడుమూరు మండలం బైనాదొడ్డి గ్రామస్తుడు రవి, హెూళగుంద మండలం హెున్నూర్ కొట్టాల గ్రామస్తులైన ప్రసాద్, రాజా, కర్నూలు మండలం బావాపురం గ్రామస్తులైన కన్నయ్య, డానియల్ లు, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు గ్రామస్తుడు శ్రీనివాసులు, పత్తికొండ మండలం కురువులదొడ్డి గ్రామస్తుడు రవి కుమార్, పత్తికొండ మండలం దేవకుంట గ్రామస్తుడు రంగస్వామి, తుగ్గలి మండలం హుస్సేనాపురంగ్రామస్తుడు సుల్తాన్ లు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు మా గ్రామాలకు రోడ్డు లేదని గుర్తు చేశారు. తాము చదువుకునే రోజులలో సైకిల్ లో ఇబ్బందులు పడుతూ వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. రోడ్లు సరిగా లేవని ఆటోలు కూడా వచ్చేవి కాదని, గర్భిణులను, ఆరోగ్యం సరిగా లేని వాళ్ళను ఆస్పత్రికి తీసుకెళ్లడం చాలా కష్టంగా ఉండేదన్నారు. రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డులు, ఇతర ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడే వాళ్ళం అని తెలిపారు. రోడ్డు సదుపాయం కల్పించిన మీ సాయం మరువమని వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం 14 గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటరమణయ్య, ఇంచార్జి పంచాయతీ రాజ్ ఎస్ మాదన్న, రిటైర్డ్ పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డీఈ శ్రీనివాసులు, ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు.





## పులివెందుల చీకటి అధ్యాయానికి తెర...మంత్రి బీసీ



మన గళం బనగానపల్లె : పులివెందుల చీకటి అధ్యాయానికి తెర పడి న రోజు ఈ రోజు అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం అన్నారు. ఒంటిమిట్ట, పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో విజయం కూటమి ప్రభుత్వం ది మాత్రమే కాదు ప్రజాస్వామ్య వారధులందరిది అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సు, పాప పుణ్యములు ల గురించి మాట్లాడుతూ ఉంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని, జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం ఎన్నికల్లో అరాచకం అంటుంటే చిన్నపిల్లల సైతం నవ్వుకుంటున్నారని అన్నారు.

పులివెందుల చరిత్రలో ఎన్నికలే జరగని పరిస్థితి నుంచి నేడు ఎన్నికలు జరగడం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్ పాల్గొనడం తమకు నచ్చిన ప్రతినిధి ని ఎన్నుకోవడం ఇది చాలా శుభ పరిణామం అని అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరవాల్సిన అవసరం ఉందని,ఒంటిమిట్ట ,పులివెందుల ప్రజలకు ప్రత్యేక అభినందన , ధన్యవాదాలు తెలియజేశారు.

## చెరువు లను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నాం

**– సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు సిటీ : జిల్లా లో ఉన్న అన్ని చెరువు లను నీటి తో నింపేలా చర్యలు తీసుకుంటున్నాం అని వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సీఎం నారాచంద్రబాబు నాయుడుకు తెలియజేశారు. గురువారం సాయంత్రం విజయవాడ నుండి సీఎం సాగునీటి సంఘాల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కర్నూలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు వంద శాతం పూర్తయ్యాయని తెలిపారు. తద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ 3,850 క్యూసెక్కుల నీరు వెళుతూ ఉందని తెలిపారు. అందువల్ల జిల్లాలో ఈ ఏడాది వ్యవసాయం అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా భూగర్భ జలాలను పెంచే విధంగా చెక్ డ్యాములు, రాక్ ఫిల్ డ్యాం లు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ సీఎం కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషా, ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, హెచ్ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య,ఇరిగేషన్ ఈఈ వెంకట్రాముడు,గ్రౌండ్ వాటర్ డీడీ శ్రీనివాసులు, ఎల్ ఎల్ సి జిల్లా నీటి సంఘం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, మాధవరం డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షులు ఆనంత సేనా రెడ్డి, పెద్ద కడబూర్ అధ్యక్షులు రమాకాంత రెడ్డి మరియు నీటి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## నీటి వనరుల మరమ్మతులకు చర్యలు




– జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో ప్రజలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ, పునర్ నిర్మాణం (ఆర్ఆర్ఆర్) పథకం అమలుకు సంబంధించిన పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (ఆర్ ఆర్ ఆర్) నిధుల తో నీటి వనరుల మరమ్మతులు చేపడుతామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో మరమ్మతులు అవసరమైన నీటి వనరులు గుర్తించాలని జలవనరుల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఆ మేరకు జిల్లాలో రూ.167 కోట్ల అంచనా వ్యయంతో 137 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ నివేదికను జిల్లా కమిటీ ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం జరుగుతోందని కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీడబ్ల్యూఎంఏ పీడీ వెంకటరమణయ్య, ఈ ఈ వెంకట రాముడు, గ్రౌండ్ వాటర్ డీడీ శ్రీనివాసరావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతను నివారించాలి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లాలో యూరియా పక్కదారి వెళ్లడానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సీఐటీయూ జిల్లా నాయకులు విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఏడీ రాజశేఖర్, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో శివరాముడికి వారు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో డి సంజీవరెడ్డికి 100 బస్తాలు యూరియా ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రతి రైతుకు ఐదు బస్తాల కన్నా ఎక్కువ ఇవ్వకూడదు అని నిబంధన ఉన్నప్పటికీ 100 బస్తాలు ఇవ్వడం ఏమిటని నిలదీశారు. కౌతాళం మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు సమక్షంలోనే ధనిక రైతులకు వందల వందల బస్తాలు ఇవ్వడమేనా రైతు రాజ్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలూరు ఇతర మండలాల్లో కూడా అధికారులు కృత్రిమ కొరత సృష్టించారని ఆరోపించారు. వ్యాపారస్తులు సైతం ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ అమ్ముతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని విమర్శిచర్లారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు.

## 15న స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

– అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ఆగస్టు 15 న స్త్రీ శక్తి పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని, ఈ మేరకు అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆర్టీసీ అధికారులు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్ లను ఆదేశించారు. బుధవారం స్త్రీ శక్తి పథకం ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆర్టీసీ అధికారులు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీన సాయంత్రం అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో స్త్రీ శక్తి పథకం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానించాలని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ ఏర్పాట్ల గురించి అధికారులతో మాట్లాడారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, ఇతర నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ

మనగళం, బనగానపల్లె : బనగానపల్లె క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని గురువారం నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పి. శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఇటీవల నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం తదితర అంశాలపై మంత్రి సూచనలు చేశారు.



## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

– వై.ఎస్. రాజారెడ్డి నిర్మించిన ఫ్యాక్షన్ కోట బద్దలైంది – టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థుల గెలుపు జగన్ రెడ్డికి గుణపాఠం – సంబరాలు చేసుకున్న తెదేపా శ్రేణులు

మనగళం, కర్నూలు సిటీ : పులివెందుల, ఒంటిమిట్ట లలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర యస్.సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, కర్నూలు నియోజకవర్గం రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే అవకావం కల్పించడంతో వై.ఎస్. రాజారెడ్డి నిర్మించిన ఫ్యాక్షన్ కోటను బద్ధలు చేస్తూ టీడీపీ అభ్యర్ధలను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డి కోట పులివెందులలో టీడీపీ అభ్యర్థి మారంరెడ్డి లతారెడ్డి, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించిన సంధర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానికి టీడీపీ కార్యాలయం ఎదుట సంబరాలు చేసుకున్నారు. భాణా సంచా పేల్చి కేరింతలు కొట్టారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్. జగన్ రెడ్డికి సీఎంగా ప్రజలు ఒక అవకాశం కల్పిస్తే కడప ఫ్యాక్ష నిజాన్ని రాష్ట్రమంతా వ్యాప్తి చేశారని, వ్యవస్థలను సర్వనాశనం చేశారని విమర్శించారు. అన్ని విషయాలు గమనించిన ప్రజలు జగన్ సొంత గడ్డ పులివెందులలో టీడీపీ అభ్యర్థి మారంరెడ్డి లతారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకుండా ఓడించారన్నారు. గత 3 దశాబ్దాలుగా ఓటు వేయని ప్రజలు తమకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని, అధికారులు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో జగన్ సొంత గడ్డలోనే ప్రజల తీర్పు ఎలా ఉందో స్పష్టమైందన్నారు. తమకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ బ్యాలెట్ బాక్సో ఓ ఓటరు రాసి వేశారంటే జగన్ రెడ్డిపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత స్పష్టమవుతోందని చెప్పారు. ఇక జగన్ రెడ్డి ఆటలు సాగవని, ఆయనకు ఓ గుణపాఠమని, ఇప్పటికైనా ప్రజాస్వామ్యం విలువ తెలుసుకోవాలని సూచించారు. 79 సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో పులివెందులలో ఈ విధంగా ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు ఎప్పుడు జరగలేదని, జగన్ సొంత గడ్డపై ప్రజలు ఇలాంటి తీర్పు ఇవ్వడంతో జగన్ కు మతి భ్రమించిందని విమర్శించారు. చంద్రబాబును దేవుడు నరకంలో వేస్తాడని జగన్ చెప్పడాన్ని చూస్తుంటే వారి మానసిక స్థితి ఎలా ఉందో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు జేమ్స్ (మాదిగ), విజయకుమార్ (నాయీ బ్రాహ్మణ), పార్లమెంట్ అధ్య క్షులు సత్రం రామక్రిష్ణుడు (బీసీ సెల్), ఆర్.బాబురావు (వాణిజ్య విభాగం), గున్నా మార్క్, శేక్షావలి, పేరపోగు చిన్న మారెన్న, భరత్ మొదలగు వారు పాల్గొన్నారు.







## యంబీబీఎస్ ఆల్ ఇండియా కోట అడ్మిషన్లు ప్రారంభం



మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ మెడికల్ కాలేజీ యందు మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ అడ్మిషన్లు 2025 - 26 ఆల్ ఇండియా కోట కింద బుధవారం ప్రారంభమయ్యాయి అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా కోట క్రింద కర్నూల్ మెడికల్ కాలేజీ యందు 37 సీట్లు కేటాయించారని, అందులో నేడు 7 గురు విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారన్నారు. అల్ ఇండియా కోటా క్రింద ఈనెల 22 వరకు అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందని వారు తెలిపారు.

## రాహుల్ గాంధీపై... జగన్ విమర్శలా ?



మనగళం, కర్నూలు సిటీ : మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమా... గతాన్ని గుర్తు చేసుకుని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత ఎం సుధాకర్ బాబు హెచ్చరించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి ఆరోపణల బండారాన్ని బయట పెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడిని మొనగాడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ...మోడీ అవినీతి బండారాన్ని బయట పెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడుతున్నారని గుర్తు చేశారు. నీలా తాడేపల్లి, బెంగళూరు ప్యాలెస్ లలో దాక్కోలేదని ఎద్దేవా చేశారు. ఒకటిన్నర సంవత్సరం అవుతున్న మోడీ గురించి ఒక్క మాట మాట్లాడానికి ధైర్యం లేని నీవు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో చంద్రబాబు నాయుడు కూడా మోడీని ధైర్యంగా విమర్శించారని, ఆ ధైర్యం కూడా జగన్ మోహన్ రెడ్డి లేదన్నారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ మా జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, మాణిక్యం ఠాగూర్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని జగన్ కు సూచించారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని, ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకు కృషి చేశారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ కు అజెండా లేదని జగన్ చెప్పడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. లిక్కర్ మాఫియా, ఇసుక దంద, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేయడమే వైసీపీ అజెండానా అని ప్రశ్నించారు. సమావేశంలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సీ బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతం

మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కర్నూల్ పట్టణం, డాక్టర్స్ కాలనీ, బాలురు ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం అయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 3 సార్లు జాబ్ మేళా నిర్వహించడంపై పాణ్యం యువతీ, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ప్రతిబింబించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్ మెంట్ అధికారి దీప్తి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతి, యువకులు,పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

భారత జాతీయ పతాక తయారీ, నిబంధనలు

భారత జాతీయ పతాకం, దీర్ఘ చతురస్రాకారంలో కాషాయం, తెలుపు, పచ్చ రంగులు సమ నిష్పత్తిలో త్రివర్ణంగా ఉంటూ మధ్యలో 24 ఆకులు కలిగిన నేవీ బ్లూ రంగులో ఉండే చక్రమైన అశోక చక్రంతో ఉంటుంది. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొంది, 1947 ఆగస్టు 15న భారత డొమినియన్‌కు అధికారిక పతాకంగా ఆమోదం పొందింది. తర్వాత క్రమేపీ భారత గణతంత్రానికి అధికారిక పతాకంగా స్వీకరించారు. 1951లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బి.ఐ.ఎస్.) జాతీయ పతాకానికి కొన్ని నిర్దేశకాలను రూపొందించింది. ఈ నిర్దేశకాలను మన దేశంలో అమల్లోకి వచ్చిన మెట్రిక్ మానానికి సరిపోయేటట్లు 1964లో ఒకసారి, 1968 ఆగష్టు 17న మరొక సారి సవరించారు. పతాక పరిమాణం, రంగులు, వాడే బట్టకు వర్తించే ఈ నిర్దేశకాలు చాలా కచ్చితమైనవి. పతాకం తయారీలో ఖాదీ లేక చేనేత వస్త్రాన్ని మాత్రమే వాడాలి. ఖాదీలో నూలు, పట్టు, ఉన్ని బట్టలను మాత్రమే వాడుతారు. జెండాలో రెండు రకాల ఖాదీని వాడుతారు: జెండా రూపానికి ఖాదీ-బంటింగ్, జెండాను కఱ్ఱకు తగిలించడానికి అవసరమయ్యే బట్టకు ఖాదీ-డక్. ఖాదీ-డక్ ప్రత్యేకమైన ఎవఅస్త్రవ (పసుపు పచ్చ-బ్రౌన్ కలిసిన రంగు) రంగులో ఉంటుంది. సాంప్రదాయిక నేతలో రెండు పోగులను వాడేచోట ఖాదీ-డక్ లో మూడు పోగులను వాడుతారు. ఇది చాలా అరుదైన నేత. దేశం మొత్తమ్మీద ఈ రకమైన నేతపని తెలిసినవాళ్ళు పదిమంది కంటే ఎక్కువ లేరు. ఇంకా చదరపు సెంటీ మీటరుకు కచ్చితంగా 150 పోగులు ఉండాలని, కుట్టుకు నాలుగు పోగులు ఉండాలని, ఒక చదరపు అడుగు గుడ్డ కచ్చితంగా 205 గ్రాములుండాలని నిర్దేశకాలు ఉన్నాయి.జాతీయపతాకాలను ఉత్పత్తిచేయడానికి అవసరమైన ఖాదీ బట్ట ఉత్తర కర్ణాటకలోని ధార్వాడ్, బాగల్కోట్ జిల్లాల్లోని రెండు చేనేత యూనిట్ల నుంచి వస్తుంది. ప్రస్తుతం దేశంలో జాతీయ పతాకాలను తయారు చేయడానికి ప్రభుత్వ అనుమతి గల ఒకే ఒక్క సంస్థ హుబ్లీలో ఉంది. జాతీయ పతాకాలను ఉత్పత్తి చేయడానికి అనుమతి ఇచ్చే అధికారం ఖాదీ డెవలప్‌మెంట్ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ కు ఉన్నప్పటికీ ఆ అనుమతిని రద్దు చేసే అధికారం బి.ఐ.ఎస్.కు ఉంది. నేసిన బట్టను పరీక్ష నిమిత్తం బి.ఐ.ఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్)కు పంపిస్తారు. తిరిగొచ్చిన తర్వాత బ్లీచింగు చేసి రంగులద్ది, మధ్యలో అశోకచక్రాన్ని స్క్రీన్ ప్రింటింగు గానీ, స్టెన్సిల్ గానీ, ఎంబ్రాయిడరీ గానీ చేస్తారు. చక్రం రెండు వైపులా ఒకేచోట స్పష్టంగా కనిపించాలి. జెండాపై వేసిన రంగులను బి.ఐ.ఎస్. పరీక్షించిన తర్వాతే పతాకాలను అమ్మటానికి అనుమతిస్తారు.మన దేశంలో ప్రతి సంవత్సరం దాదాపు నాలుగు కోట్ల జెండాలు అమ్ముడు పోతాయి. దేశంలోనే అతిపెద్ద పతాకం (6.3 ఐ 4.2 మీ) మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయమైన మంత్రాలయ భవనం మీద ఎగురుతుంది. 2002కు ముందు జాతీయ సెలవు దినాల్లో తప్ప మిగతా సమయాల్లో జాతీయ పతాకాన్ని ప్రజలు ఎగరేయడానికి అనుమతించేవారు కాదు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు మాత్రమే ఆ అధికారముండేది. ఈ నిబంధనను తొలగించాలని కోరుతూ నవీన్ జిందాల్ అనే పారిశ్రామికవేత్త ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశాడు. జిందాల్ తన కార్యాలయ భవంతి మీద జాతీయ పతాకాన్ని ఎగురవేయగా అధికారులు దాన్ని స్వాధీనం చేసుకుని, ఆయన్ను ప్రాసిక్యూట్ చేస్తామని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా జాతీయ పతాకాన్ని ఎగరేయడం పౌరుడిగా తన హక్కని, దేశం పట్ల తన ప్రేమను ప్రకటించుకునే మార్గమని జిందాల్ వాదించాడు. ఆ కేసు సుప్రీమ్ కోర్టుకు వెళ్ళింది. సుప్రీమ్‌కోర్టు ఈ విషయాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని వేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కేంద్ర మంత్రిమండలి పతాకం గౌరవానికి భంగం కలగని రీతిలో ఎవరైనా జాతీయ పతాకాన్ని ఎగరేయవచ్చని అనుమతిస్తూ జాతీయపతాక నియమావళిని సవరించింది. భారత జెండా కోడ్, జాతీయ చిహ్నాలకు సంబంధించిన ఇతర చట్టాలు జెండా వాడుకకు వర్తిస్తాయి. మొదట్లో ఈ కోడ్ భారత స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ దినోత్సవాల సందర్భంగా తప్ప మిగతా రోజుల్లో సాధారణ పౌరులు జెండాను వాడడం నిషేధించింది. 2002లో నవీన్ జిందాల్ అభ్యర్థన పరిశీలిస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సాధారణ పౌరులు జెండాను వాడుకునేందుకు వీలుగా కోడ్‌ను సవరించమని భారత ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దాన్ని అనుసరించి భారతీయ కేంద్ర మంత్రివర్గం కోడ్‌ను పరిమితంగా వాడేందుకు సాధారణ పౌరులకు వీలునిస్తూ సవరించింది. 2005లో మరోసారి కోడ్‌ను సవరించి కొన్ని రకాల దుస్తుల మీద ఉపయోగించడం సహా మరికొన్ని అదనపు వాడుకలను అనుమతించారు. జెండాను ఎగురవేయడం, ఇతర జాతీయ, సాధారణ జెండాలతో కలిపి భారత జాతీయ పతాకాన్ని వాడేప్పుడు అనుసరించాల్సిన విధానాలకు ఆ కోడ్ వర్తిస్తుంది. ఈ సవరణ 2002 జనవరి 26 న అమల్లోకి వచ్చింది. జాతీయపతాక నియమావళి అనేది చట్టం కానప్పటికీ, ఆ నియమావళి లోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సుప్రీమ్‌కోర్టు యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ నవీన్ జిందాల్ కేసులో పేర్కొంది. జాతీయ పతాకాన్ని ఎగరేసే హక్కు సంపూర్ణ హక్కు కాదు. పరిమితులతో కూడిన హక్కు. దీన్ని భారతరాజ్యాంగంలోని 51ఎ ఆర్టికల్ లోని ప్రాథమిక విధులతో కలిపి అన్వయించ వలసి ఉంటుంది. వాస్తవంగా జెండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కూడా యూనిఫారాలు, బట్టలు, ఇతర వస్త్రాలపై జెండా వినియోగాన్ని ఒప్పుకోదు. జూలై 2005 లో, భారతదేశం ప్రభుత్వం కొన్ని రకాల వినియోగాన్ని అనుమతించటానికి సవరించారు. సవరించిన కోడ్ ప్రకారంలో దుస్తులలో జెండా వాడుక నిషేధిస్తుంది. పిల్లో కవర్స్, చేతి రుమాలు లేదా ఇతర వస్త్రాలు పై ఎంబ్రాయిడరీ డిజైన్స్ నిషేధిస్తుంది. దెబ్బతిన్న జెండాలు లేదా పాడయి పోయిన జండాలు నాశనము చేయడానికి ఒక ప్రత్యేక పద్ధతి ఉంది. పాడయిన లేదా చిరిగి పోయిన జెండాలను పక్కన పడెయ్యటం లేదా అగౌరవంగా నాశనం చేయకూడదు. అలాంటి వాటిని కాల్చడము /తగులబెట్టడం లేదా భూమిలో పాతిపెట్టడం చేయాలి. లేదా జెండా గౌరవాన్ని కాపాడే మరే ఇతర పద్ధతి ద్వారా మాత్రమే వాటిని నాశనము చేయాలి.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.



మన గళం కోవెలకుంట్ల : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు బనగానపల్లె మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి గురువారం అన్నారు. కోవెలకుంట్ల మండలం లోని సౌదరదిన్నె గ్రామంలో జీర్ణోదారణ గావించిన జనార్ధన స్వామి, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకడం జరిగింది. దర్శన అనంతరం ఆలయ నిర్మాణానికి 45 లక్షల రూపాయలు విరాళం అందించిన గుడి ధర్మకర్త, రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ వై వెంకట్ రెడ్డిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,విష్ణుకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రవికుమార్ రెడీ,నాగిరెడ్డి,శివా రెడ్డి,కోట్ల నాగేశ్వర్ రెడ్డి,గడ్డం వెంకట సుబ్బారెడ్డి, గుద్దేటి హరీష్ రెడ్డి, పేరి శెట్టి హరి కృష్ణ, వెలగటూరు గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, బిజినవేముల గ్రామ మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, చిన్న కొప్పెర్ల గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఎద్దుల కాటన్ బట్టల షాపును ప్రారంభోత్సవం చేసిన హీరో సుమన్ ఎమ్మెల్యే కోట్ల



మన గళండోన్ పట్టణంలో ఎద్దుల కాటన్ బట్టల షాపును ప్రారంభించిన హీరో సుమన్, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిలు ఎద్దుల కాటన్ బట్టల షాపును ప్రజలు ఆదరించాలని కోరిన హీరో సుమన్ మరియు ఎమ్మెలే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన దుస్తులు తయారుచేసి ప్రజలకు అందుబాటు ధరల్లో అందిస్తున్న ఎద్దుల కాటన్ షాపును ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఇప్పటికే 10 బ్రాంచ్ లు ఓపెన్ చేసామని వారు తెలిపారు. కావున పట్టణ ప్రజలు గ్రామీణ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కంపెనీ నిరుద్యోగులైన మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు.



## ప్రజాస్వామ్యం గెలిచింది..అరుణ్ నాయక్..



మన గళం అవుకు : మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులి వెందుల లో నేడు వెలువడిన జడ్పిటిసి ఎన్నికలలో టిడిపి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ఘన విజయం సాధించడం ఒక శుభ పరిణామం, ప్రజా స్వామ్యం గెలిచిందని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అరుణ్ నాయక్ గురువారం అన్నారు.ఈ సందర్భంగా అరుణ్ నాయక్ మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6735 ఓట్లు సాధించడం వైసీపీ అభ్యర్థికి కేవలం 683 ఓట్లు రావడం చూస్తూ ఉంటే పులివెందులలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ఎంతటి ఆదర అభిమాను లు ఉన్నాయో మనమందరము తెలుసుకోవచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించే ప్రస్తుతం పులివెందులలో కూడా తెలుగుదేశం పార్టీ గెలుపొందింది అన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన కాటసాని రూపశ్రీ

మనగళం, కల్లూరు: మడల పరధిలోని బస్తిపాడు గ్రామంలో జరిగిన వైసీపీ కార్యకర్త శ్యాలన్న కుమారుడు అర్జున్ వివాహానికి ఆ పార్టీ నేత కాటసాని శివనరసింహారెడ్డి సతీమణి కాటసాని రూపశ్రీ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రమణారెడ్డి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి, పుసులూరు రామకృష్ణ రెడ్డి, తులసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఐసీతో పిల్లలకు చక్కని భవిష్యత్తు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు ( డీఈఐసీ) జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ప్రతి నెలా డీఈఐసీ కేంద్రంలో ఎదుగుదల లోపం, వైకల్యం, తదితర సమస్యలతో నమోదు అవుతున్న పిల్లల వివరాలు, వారికి అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన బాలలకు డీఈఐసీ సెంటర్ ద్వారా ఉన్నత ఆసుపత్రిల్లో ఆపరేషన్లు చేయించి వారి లోపాన్ని సవరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సి.ఎస్.ఆర్ ఎం ఓ, డా.పద్మజ, హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, మెడికల్ ఆఫీసర్, డా.సుజన, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



మన గళండోన్ స్థానిక నక్కి రామన్న భవనము నందు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల గోడ వాల్ పోస్టర్లను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ సుంకయ్య రాధాకృష్ణ మోటారాముడు కలసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణములోని ఘనంగా జరుగుతుందని వారు అన్నారు రాష్ట్రం నలమూలల నుంచి సిపిఐ పార్టీ కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు వేలాదిమంది ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలకు 23వ తేదీ భారీ ప్రదర్శనబహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు సభా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా జాతీయ కార్యదర్శి నారాయణ తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనిజ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాల నాగేశ్వరరావు జెవి సత్యనారాయణమూర్తి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు %+% ఈశ్వరయ్య గార్లు పాల్గొంటున్నారని వారు అన్నారు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు నూతన పరిశ్రమలు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని రైతన్న కార్మిక మహిళా సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రైవేటీకరణ ప్రోత్సహించడం రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ కూడా ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు నంద్యాల జిల్లాలో అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని నంద్యాల జిల్లా అభివృద్ధి శూన్యం అన్నారురైతులకు నకిలీ విత్తనాలు సరఫరా చేసే ముఠాలను స్థావరాలను దాడులను చేయాలని రైతులకు శాపంగా మారిన నకిలీ విత్తనాల మోసం చేసే వ్యాపారస్తులను వారికి సహకరించిన నాయకులను భరతం పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అలాంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వరి వేసే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతులకు వరి ధాన్యం నిల్వచేసుకోవడానికి ప్రభుత్వ గోడన్లు ఎక్కువ ఏర్పాటు చేయాలని రైతులకు వరి పంట పండించిన ధాన్యం వానకు తడుస్తూ తడిసి ముద్దయి ధాన్యముతో భారీగా నష్టపోతున్న రైతులకు తారు పాల్ పట్టలను ప్రభుత్వమే మంజూరు చేసి రైతులు నష్టపోకుండా కాపాడాలని రాష్ట్ర మహాసభలో నంద్యాల జిల్లాకుభవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు

# హాస్టల్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని

మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లాలోని సంక్షేమ హాస్టల్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో లో అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ ల పై చర్యలు తీసుకోవాలి, విధులకు సరిగ్గా హాజరుకానివారిపై చేరియలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలని, విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా భోజనము అందించాలన్నారు. అదేవిధంగా పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. ప్రతి సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు హరి, లక్ష్మణ్,చంద్,రవి,గోపిచంద్ పాల్గొన్నారు.



## రేపు కృష్ణాష్టమి సందర్భంగా గోపూజ కార్యక్రమాలు



మనగళం, నంద్యాల : ఈ నెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాలుగు కేంద్రాలలో గోపూజ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం, కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానము, గోశాల, ఆదోని మండలం సలకలకొండ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఈ మేరకు గోపూజకు సంబంధించిన బ్యానర్లను స్థానిక ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు విజయ చంద్రుడు, ధర్మ ప్రచారకులు జయదేవానందస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు యూత్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మన గళం బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లలిత తెలిపారు. కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు రామన్న ఆధ్వర్యంలో యూత్ బ్లడ్ గ్రూప్ సహకారంతో తల సేమియా చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.కావున బనగానపల్లె ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి రక్తదాతలు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం అధ్యాపకులు రామన్న 9100988722 సంప్రదించలని కోరారు.




# ఒకరోజు ముందే స్వతంత్ర్య శోభ





మనగళం, కర్నూలు సిటీ : ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభక్తి చాటుదాం అనే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఒకరోజు ముందే స్వతంత్ర శోభ సంబరాలు వచ్చినట్లు అనిపించింది. గురువారం కర్నూల్ నగరంలోని మద్దూర్ నగర్ లో ఉన్న పింగళి సూరన్న తెలుగు తోటలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశభక్తి చాటుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు ఎంపీ బసవరాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభను ఉద్దేశించి ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఎండి ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సుజాత, విశ్వ కళా సమితి అధ్యక్షులు మంద బీసన్న మాట్లాడారు. అనంతరం ప్రముఖ గజల్ గాయకుడు మహమ్మద్ మియా తన పాట మాటతో 15 నిమిషాలు పిల్లలను అబ్బురపరిచే విధంగా ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులచే శిక్షణ పొందిన 8 ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన 130 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్, మెమొంటోను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మరో 50 మంది కళాభిమానులు ఉపాధ్యాయులు, ప్రజానాట్యమండలి నాయకులు లోకేష్, నోమేశ్వరి, బాలు, సుబ్బారాయుడు, స్వాములు, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అబూబకర్, పి ఎస్ ఎన్ నాయకులు అమర్, పి పి ఎస్ ఎస్ నాయకులు వర్మ, సీనియర్ కళాకారులు పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్







మనగళం, నంద్యాల : సీఎం నారా చంద్రబాబు నాయుడు గురువారం మధ్యాహ్నం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు నీటిపారుదల శాఖ సిబ్బంది, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ అంశాలపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. నంద్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డోన్ పోలీసులపై కరపత్రం విడుదల చేస్తాం...

**- ఎన్. రంగనాయుడు**

మన గళండోన్ అక్రమాలను గాలికి వదిలేసి అధికారపార్టీకి కొమ్ముకాస్తూ... ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే డోన్ పోలీసులపై కరపత్రం విడుదల చేస్తామని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు స్పష్టం చేశారు. గురువారం డోన్ పట్టణం లోని సీపీఐ కార్యాలయంలో డోన్ మండల కార్యదర్శి బి. నారాయణ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు చట్టం ప్రకారం నడుచుకోవాలని... అంబేద్కర్ రాజ్యాంగం అందరికి సమానంగా హక్కులు వ్రాసాడున్నారు. అయితే డోన్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా వ్యవహారిస్తూ అధికారపార్టీకి అనుకూలంగా మారారారని ఆరోపించారు. ఏదైనా సమస్య వచ్చి స్టేషన్ కు వెళ్తే అధికార పార్టీ నాయకులు దగ్గరికి వెళ్ళమని ఉచిత సలహాలు సూచనలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ అండతో సామాన్య ప్రజల గొంతు నొక్కలని చూస్తే సహించమని.... వారికి అండగా ఎర్రజెండా ఉంటుందన్నారు. గతంలో అప్పటి అధికార పార్టీ నాయకుల మాటలు విని ప్రజలను ఇబ్బందులకుగురిచేస్తే...విన్న జె జె మురలి కి వ్యతిరేకంగా సీపీఐ పార్టీ ఉద్యమాలు చేసి ఆయనను బదిలీ చేసేంతవరకు పోరాటం చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి రూరల్ ఎస్ఐ సురేష్ కు ఎస్పై చంద్రబాబుకువ్యతిరేకంగా ధర్నా చేశామన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న సిపి ఐ పార్టీ దే అన్నారు పట్టపగలే వెంకట నాయన పల్లె దగ్గర ఒక్క మహిళా కానిస్టేబుల్ ని హత్య చేస్తే ఆరోజు సిపిఐ పార్టీ అండగా నిలిచిందని వాటిపైన అనేక ధర్నాలు చేశామని అన్నారు అధికారం అడ్డుపెట్టుకొని ప్రజలను ఇబ్బందులు గురిచేసిన జిల్లాఎస్పి సీతారామాంజనేయులు, రఘువీరా రెడ్డిలపై విచారణ జరుగుతుందన్నారు. కావునా గతాన్ని గుర్తించి




పోలీసులు నడుచుకోవాలన్నారు. డోన్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా, మట్కా, రేషన్ బియ్యం,లిక్కర్ అసాంఘిక కార్యక్రమాలువంటి వాటిని అరికట్టాలన్నారు. అంతే కానీ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తే కరపత్రం విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రాధాకృష్ణ, కౌన్సిలర్ పి. సుంకయ్య, పట్టణ కార్యదర్శి మోట రాముడులు పాల్గొన్నారు.

# జెండా పండుగకు సర్వం సిద్ధం



- ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా అధికారులు
- నేడు పరేడ్ గ్రౌండ్ లో జెండాను ఆవిష్కరించనున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి
- అలరించనున్న సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకట్టుకోనున్న శకటాలు

మనగళం, నంద్యాల: జిల్లా కేంద్రం నంద్యాలలోని పి.ఎస్.సి కె.వి.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గురువారం తెలిపారు. ఈ మేరకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు. రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. ఈ వేడుకలలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల వివరాలు:

- ఉదయం 8:55 గంటలకు నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆగమనము
- 08:57 - కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ ఆగమనం
- 09.05 - ముఖ్య అతిథిగా మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి ఆగమనము, జాతీయ పతాకావిష్కరణ.
- 09:10 - సాయుధ దళ పరిశీలన
- 09:40 - సాయుధ దళాల కవాతు
- 09:55 - స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పురప్రజలు ఆహ్వానితులను కలిసి అభినందనలు తెలియజేయుట
- 10:00 - వివిధ ప్రభుత్వ శకటముల ప్రదర్శన
- 10:30 - బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు
- 11:15 - అవార్డులు, ప్రశంసా పత్రాల ప్రదానం
- 11:55 - ముఖ్య అతిథి వివిధ శాఖల స్టాళ్లు సందర్శన, ఆస్తుల పంపిణీ
- 12:00 - జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (13.08.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (13.08.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (13.08.2025) శ్రీ లలితాదేవి నాట్యవేద ఆర్ట్స్ అకాడమి, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, పార్వతి పుత్ర నమో, లింగాష్టకం, తాండవం శివ తాండవం, నటేశకౌత్వం, భో.. శంభో, మహాదేవశివ, అయిగిరినందిని తదితర గీతాలకు శివప్రియ, సాత్విక, లక్ష్మీ పసన్న, పావని, జ్యోతి, శాంభవి, మహేశ్వరి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు




## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (14.08.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## చిన్నారిపై చిరుత పులి దాడి



మనగళం శ్రీశైలం : శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలో గల చిన్నారుట్ల గూడెంలో నిన్న రాత్రి చిన్నారి కుడుముల అంజమ్మపై చిరుత పులి దాడి చేసింది. ఇంటి బయట నిద్రిస్తున్న చిన్నారిని చిరుత ఎత్తుకెళ్తుండగా తండ్రి అంజయ్య గమనించి తరిమారు. దీంతో చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లినట్లు బంధువులు తెలిపారు. చిన్నారి తల, పొట్ట భాగాన గాయాలు కావడంతో సున్నిపెంట ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స చేయించామన్నారు.

## శ్రీశైలం డ్యాం 4 గేట్ల నుంచి నీటి విడుదల



మనగళం శ్రీశైలం : శ్రీశైలం డ్యాము వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుండటంతో తెరచిన 7 గేట్లలో ఒక్కొక్క గేటును జల వనరుల శాఖ అధికారులు మూసివేస్తున్నారు. ఉదయం 7 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగగా.. ఇన్ ఫ్లో తగ్గడంతో 2 గేట్లు మూసివేశారు. తాజాగా మధ్యాహ్నం 2:40 గంటలకు మరో గేటును క్లోజ్ చేశారు. ప్రస్తుతం 79,345 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరగా.. 4 గేట్ల ద్వారా 1,06,792 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

## హాటకేశ్వరం మరియు శిఖరేశ్వరాలయాల వద్ద భక్తులకు వసతి కల్పన







మనగళం శ్రీశైలం : భక్తుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ ద్వారా హాటకేశ్వరం మరియు శిఖరేశ్వరాలయాల వద్ద యాత్రికుల సౌకర్యాల కేంద్రాలు (టూరిస్ట్ అమినిటి సెంటర్లు) నిర్మించడం జరిగింది. కాగా ఈ సెంటర్లలో భక్తులకు రేపటి నుంచి (15.08.2025) వసతి కల్పించబడుతోంది. ఇందుకోసం రెండు కేంద్రాలలో కూడా బంకర్ బెడ్స్ ఏర్పాటు చేయబడ్డాయి. బెడ్ ఒక్కొంటికి రోజువారి అద్దెగా రూ.60.00లుగా నిర్ణయించడం జరిగింది. ఈ రెండు సౌకర్యాలు కూడా నిరంతరం అనగా రోజు 24గంటలపాటు కూడా భక్తులకు అందుబాటులో ఉంటాయి. ప్రతీరోజు మూడు షిఫ్టులలో సిబ్బంది ఈ రెండు కేంద్రాలలో కూడా అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలాన్ని సందర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా భక్తులకు ఆయా సదుపాయాలు కల్పించేందుకు దేవస్థానం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే హాటకేశ్వరం మరియు శిఖరేశ్వరాలయం వద్ద గల సౌకర్యాల కేంద్రాలలో కూడా భక్తుల వసతి కల్పనకు చర్యలు తీసుకోబడ్డాయన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీశైలం లో 16న కృష్ణాష్టమి - గోపూజ





మనగళం శ్రీశైలం : ఆగస్టు 16వ తేదీన కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయప్రాంగణంలో విశేషంగా గోపూజ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 16 తేదీ ఉదయం గం.9.00ని.ల నుండి ఆలయ ప్రాంగణంలోని 'శ్రీగోకులం' వద్ద గోవులకు, గోవత్సవములకు (దూడలకు) శాస్త్రోక్తకంగా పూజాదికాలు జరిపించబడుతాయి. అదేవిధంగా గో సంరక్షణశాలలో కూడా విశేషంగా గోపూజ జరిపించబడుతుంది. మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని చెబుతారు. కాగా తాను చేసిన ప్రతిపనిలోనూ వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీ కృష్ణపరమాత్మ ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన వ్రేపల్లెలో పెరిగి, గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి, గోవుయొక్క అనంత మహిమను లోకానికి తెలియజేశాడు. ఈ కారణంగానే కృష్ణాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయం అయింది.



# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కామ్రేడ్ బి.రాజు ఎన్నిక సందర్భంగా అభినందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

మన గళం కోడుమూరు: కర్నూలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా 24వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలో కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శిగా నాయకత్వం వహిస్తున్న బి. రాజు ను సిపిఐ పార్టీ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బి.రాజు గారిని శాలువా పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ మహాసభల్లో భాగంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యల సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది.జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ పిలుపు మేరకు ఉద్యమాలు తదితర కార్యక్రమాలన్నింటినీ విజయవంతంగా నిర్వహిస్తానన్నారు తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ పురోభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రజాసంఘాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తదితర పార్టీ నాయకులకు రాజు ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేశారు ఇదిలా ఉండగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాజు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన హర్భజన్ సింగ్

మన గళం : సరిహద్దుల్లో మన సైనికులు దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తుంటే, పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం ఎంతవరకు సమంజసం అని భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తీవ్రంగా ప్రశ్నించాడు.దేశ ప్రయోజనాల ముందు క్రికెట్ చాలా చిన్న విషయమని, పాక్‌తో అన్ని రకాల క్రికెట్ సంబంధాలను బహిష్కరించాలని గట్టిగా వాదించాడు.ఆసియా కప్ 2025 షెడ్యూల్‌లో భాగంగా సెప్టెంబర్ 14న దుబాయ్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో హర్భజన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. కొద్ది వారాల క్రితం జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో శిఖర్ ధావన్, యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్ వంటి భారత ఆటగాళ్లు పాకిస్థాన్‌తో ఆడేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే, ఆసియా కప్‌లో మ్యాచ్ నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించడంపై భజ్జీ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు.ఈ విషయంపై హర్భజన్ మాట్లాడుతూ, "సరిహద్దులో నిలబడి మనల్ని కాపాడుతున్న సైనికుడి త్యాగం చాలా గొప్పది. కొన్నిసార్లు వారు ప్రాణాలతో తిరిగి రారు. వారి కుటుంబాలు పడే వేదన వర్ణనాతీతం. అలాంటి త్యాగాల ముందు మనం ఒక క్రికెట్ మ్యాచ్‌ను వదులుకోలేమా దేశం కంటే ఏ ఆటగాడూ, నటుడూ గొప్ప కాదు. మన గుర్తింపు అంతా ఈ దేశం వల్లే వచ్చింది" అని స్పష్టం చేశారు."రక్తం, నీళ్లు ఒకేసారి



కలిసి ప్రవహించలేవు. సరిహద్దులో ఉద్రిక్తతలు ఉన్నప్పుడు మనం వారితో క్రికెట్ ఆడటం సరికాదు. ఈ పెద్ద సమస్యలు పరిష్కారమయ్యే వరకు క్రికెట్ ఆడకపోవడమే మంచిది. ఇది మన ప్రభుత్వ వైఖరి కూడా" అని ఆయన పేర్కొన్నారు. కేవలం ఆటగాళ్లే కాదు, పాకిస్థాన్ ఆటగాళ్లను, వారి స్పందనలను మన మీడియా కూడా చూపించకూడదని హర్భజన్ సూచించారు. "వారు తమ దేశంలో కూర్చొని ఏమైనా మాట్లాడవచ్చు, కానీ మనం వాటిని హైలైట్ చేయకూడదు" అని ఆయన అన్నారు.

# వారం రోజుల్లో సరెండర్ కావాల్సిందే..

మన గళం : భారత మాజీ రెజ్లర్ సుశీల్ కుమార్ బెయిల్‌ను దేశ అత్యున్నత న్యాయం స్థానం సుప్రీం కోర్టు రద్దు చేసింది. వారం రోజుల్లో సరెండర్ కావాల్సిందేనని సుశీల్‌కు ఆదేశాలు జారీ చేసింది. గత మార్చి 4న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన బెయిల్ ఉత్వర్వులను జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్‌లతో కూడిన సుప్రీం కోర్టు బెంచ్ రద్దు చేసింది. జూనియర్ రెజ్లింగ్ ఛాంపియన్ సాగర్ ధన్కర్ హత్య కేసు విషయంలో రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత సుశీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం సుశీల్ కుమార్ బెయిల్‌పై ఉన్నాడు. కాగా, సుశీల్ కుమార్‌కు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ మృతుడు సాగర్ ధన్కర్ తండ్రి అశోక్ ధన్కర్ సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. సిద్ధార్థ్ మృదుల్ ధన్కర్ తరఫున వాదనలు వినిపించారు. సుశీల్ కుమార్ తరఫున ప్రముఖ న్యాయవాది మహేశ్ జెఠ్మలాని వాదించారు. కాగా, వీరి వాదనలు విన్న తర్వాత సుప్రీం కోర్టు సుశీల్ కుమార్ బెయిల్‌ను రద్దు చేసింది. అంతేగాక వారం రోజుల్లో లొంగిపోవాలని ఆదేశించింది.



ఇదిలావుంటే 2021లో ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో ధన్కర్‌తో పాటు అతని ఇద్దరు స్నేహితులపై సుశీల్ కుమార్ దాడి చేశాడని కేసు నమోదైంది. ఆ దాడిలో తీవ్రంగా గాయపడిన సాగర్ ధన్కర్ ప్రాణాలు విడిచినట్టు పోస్టుమార్టం రిపోర్టులో తేలింది. అప్పటి నుంచి సుశీల్ కుమార్ 18 రోజుల పాటు తప్పించుకుని తిరగసాగాడు. కానీ ముంద్కా ప్రాంతంలో సుశీల్‌ను ఢిల్లీ పోలీసులు పట్టుకున్నారు. దీంతో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సుశీల్ కుమార్‌ను రైల్వే శాఖ ఉద్యోగం నుంచి తొలగించింది. అక్టోబర్ 2022లో ఢిల్లీ ట్రయల్ కోర్టు సుశీల్ కుమార్ సహా 17 మందిపై వివిధ అభియోగాలను నమోదు చేసింది. ఢిల్లీ పోలీసుల చార్జ్‌షీట్ ప్రకారం సాగర్ హత్య కేసులో సుశీల్ కుమార్ కీలక పాత్ర పోషించినట్టు తేలింది. కానీ అతను మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చాడు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ఉద్రిక్తత

మనగళం శ్రీశైలం : దోర్నాల-శ్రీశైలం ఘాట్ రోడ్డుపై చిన్నారుట్ల గూడెం గిరిజనులు ధర్నాకు దిగారు. తమ గూడేనికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. విద్యుత్ లేక రాత్రివేళల్లో భయం గుప్పెట్లో జీవిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కారణంగా ఘాట్ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.



# చిరుత దాడిపై స్పందించిన అటవీశాఖ

మనగళం శ్రీశైలం : చిన్నారుట్ల గిరిజన గూడెంలో నిద్రిస్తున్న ఒక చిన్నారిపై అర్ధరాత్రి చిరుతపులి దాడి చేసింది. ఈ దాడిలో గాయపడిన చిన్నారికి దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. దాడి జరిగిన ప్రాంతంలో కెమెరాలు ఏర్పాటు చేసి చిరుత కదలికలపై నిఘా ఉంచుతామని అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సందీప్ కృపాకర్ తెలిపారు.




# డెవాన్ కాన్వే పేరుతో అశ్విన్‌కు వాట్సాప్‌లో మెసేజ్



మన గళం : టీమిండియా సీనియర్ స్పిన్నర్, క్రికెట్ మేధావిగా పేరున్న రవిచంద్రన్ అశ్విన్‌కే ఓ సైబర్ నేరగాడు టోకరా వేయాలని చూశాడు. చెన్నై సూపర్ కింగ్స్ సహచర ఆటగాడు డెవాన్ కాన్వే పేరుతో వాట్సాప్‌లో సంప్రదించి, అతడిని బురిడీ కొట్టించే ప్రయత్నం చేశాడు.ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన తర్వాత జరిగిన ఈ ఆసక్తికర ఘటనను అశ్విన్ స్వయంగా తన యూట్యూబ్ ఛానల్ ద్వారా వెల్లడించాడు.ఐపీఎల్ ముగిశాక ఓ గుర్తుతెలియని వ్యక్తి డెవాన్ కాన్వే పేరుతో అశ్విన్‌కు మెసేజ్ పంపాడు. నిజంగా కాన్వేనే అని నమ్మిన అశ్విన్ అతడితో చాటింగ్ కొనసాగించాడు. అయితే, కాసేపటికే ఆ వ్యక్తి విరాట్ కోహ్లీ ఫోన్ నెంబర్ అడిగాడు. దాంతో అశ్విన్కోహ్లీ నెంబర్ పంపించాడు. రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ వంటి స్టార్ క్రికెటర్ల ఫోన్ నెంబర్లు అడగడంతో అశ్విన్‌కు అనుమానం మొదలైంది. దీంతో అతడిని పరీక్షించాలనే ఉద్దేశంతో, తాను ఇచ్చిన బ్యాట్ ఎలా ఉందని అశ్విన్ ప్రశ్నించాడు. వాస్తవానికి అశ్విన్ అలాంటి బ్యాట్ ఏదీ ఇవ్వలేదు.అయితే, అవతలి వ్యక్తి ఏమాత్రం ఆలోచించకుండా 'బ్యాట్ అద్భుతంగా ఉంది' అని సమాధానం ఇవ్వడంతో అతడు ఫేక్ అని అశ్విన్‌కు పూర్తిగా అర్థమైంది. వెంటనే అప్రమత్తమైన అశ్విన్, ఆ నెంబర్‌ను బ్లాక్ చేసినట్లు తెలిపాడు.

# 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు భారత్ బిడ్

మన గళం : 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యానికి భారత ఒలింపిక్ సంఘం(ఐఓఏ) ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం(ఎస్‌జీఎం)లో ఈమేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. కామన్వెల్త్ క్రీడల డైరెక్టర్ డారెన్ హాల్ ఇటీవల అహ్మదాబాద్ వేదికను పరిశీలించినట్టు గుజరాత్ ప్రభుత్వాధికారులతో క్రీడల ఆతిథ్య విషయమై మాట్లాడినట్టు ఎస్‌జీఎంలో ప్రధాన చర్చ జరిగింది. ఈ నెల చివర్లో కామన్వెల్త్ క్రీడల ప్రతినిధి బృందం మరోసారి అహ్మదాబాద్‌ను పరిశీలించనున్నట్టు ఎస్‌జీఎం సభ్యులు తెలిపారు. నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ క్రీడల జనరల్ అసెంబ్లీ అనంతరం ఆ తర్వాత కామన్వెల్ క్రీడల ఆతిథ్య దేశాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ఈ క్రమంలో 2030 కామన్వెల్ క్రీడలు నిర్వహించేందుకు బిడ్‌ను భారత్ దాఖలు చేయనుంది. వాస్తవానికి 2030 కామన్వెల్త్ క్రీడలకు కెనడా బిడ్ దాఖలు చేయాల్సి ఉండగా.. ఆ దేశం బిడ్ దాఖలు నుంచి వైదొలగడంతో భారత్‌కు అవకాశాలు పెరిగాయి. ఇప్పటికే 2030 కామన్వెల్ క్రీడల ఆతిథ్యంపై ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్.. బిడ్ పత్రాలను ఈ నెల 31లోగా అందజేయాల్సి ఉంది. మెగా ఈవెంట్‌కు అయ్యే ఖర్చులన్నింటినీ భారత ప్రభుత్వమే భరిస్తుందని ఐఓఏ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం ఐఓసీ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే మాట్లాడుతూ కామన్వెల్త్ క్రీడలకు సంబంధించి జనరల్ హౌస్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. గ్లాస్గో కామన్వెల్ క్రీడలను నిర్వహించనున్నట్టు ఐఓసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రోహిత్ రాజ్‌పాల్ పేర్కొన్నారు. భారత్‌కు కామన్వెల్ క్రీడల ఆతిథ్య హక్కులు దక్కితే..



షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడలతో పాటు కబడ్డీ, ఖోఖో పోటీలను సైతం ఈ క్రీడల్లో చేర్చే అవకాశముంది. 2010లో ఢిల్లీలో తొలిసారి కామన్వెల్త్ క్రీడలను నిర్వహించారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310